# బ్రాహ్మణులకు షట్కర్మలు

బ్రాహ్మణులకు షట్కర్మము అసాధారణ ధర్మమూ. 1. యజ్ఞము చేయుట 2.ఇతరులచే చేయించుట, 3. వేదములను అభ్యసించుట, 4ఇతరులచే అభ్యసింప చేయుట, 5. తానూ దానమిచ్చుట, 6. ఇతరులు ఇచ్చినది స్వీకరించుట అనునవి షట్కర్మలు . ఇందులో యజ్ఞము చేయుట, వేదమును చదువుట, దానమిచ్చుట ఈ మూడును క్షత్రియులకు, వైశ్యులకు చెప్పబడినవి. బ్రాహ్మణుడు నిత్యమూ విధిగా చేయవలసిన షట్కర్మలు సంధ్య స్నానము, జపము, హొమము, దేవతాపూజ, అతిధి పూజ, వైశ్వ దేవము అని చెప్పబడెను. సంధ్యా స్నానమును బ్రహ్మ ముహూర్తమునందే లేచి కాలకృత్యములు తీరుచుకొని చేయుట ముఖ్యము. బ్రహ్మ ముహూర్తమనగా సూర్యోదయమునకు పూర్వము నాలుగు ఘడియల కాలము. అట్టి సమయమునందు లేచి తమకు ఇష్టమయిన దైవమును ధ్యానము చేసి ధర్మ సంభందమైన క్రియలను చేయవలెను.

sakalapoojalu